3 0 MAR 2020

ANDHRA JYOTHI

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

● పరిపాలనాధికారి శివరాజ్ మీనా



సబ్బులు, మాస్కులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావు

యానాం, మార్చి 29: లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా ప్రకటనలో హెచ్చరించారు. యానాం నియోజకవర్గంలో నిత్యావసరాల కొనుగోలుకు ఉదయం 6 నుంచి 11 వరకు సమయం కేటాయించామన్నారు. వర్తకులు నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు. ప్రజలు సామాజిక దూరం పాటించాలన్నారు. కాగా, యానాం ప్రజల స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రీనగర్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ గిడ్ల చంద్రరావు మాస్కులు పంపిణీ చేశారు.

PRAJA SAKTHI

3 0 MAR 2020

## అమ్మకాల సమయం

ప్రజాశక్తి - యానాం

కరోనా వైరస్ నేపథ్యంలో పాలు, కూరగాయలు, కిరాణా, మందులు, పెట్రోల్ వంటి అన్ని అవసరమైన వస్తువులు సోమవారం నుంచి ఉదయం 6 నుండి 11 గంటల వరకు విక్రయించబడతాయని యానం ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీన ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి అన్ని శాఖల అధికారులతో చర్చించి ఈ నిర్ణాయం తీసుకున్నామన్నారు. ప్రస్తుతం 6 నుంచి 9గంటల వరకు ఉంటడం వల్ల అందరు ఒకేసారి రావడంతో సోషల్ డిస్టెన్స్ సమస్య వస్తుందన్నారు. నిర్ణీత సమయం లోపు ప్రజలు వచ్చి అవసరమైన వస్తువులను కొనుగోలు చేసుకుని భౌతిర దూరాన్ని పాటించాలన్నారు.

ENADU

30 MAR 2020

**యానాం:** స్థానిక వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో దరియాలతిప్ప పరిసరాల్లో మాస్కులు పంచారు. మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రరావు, యానాం ఓల్డేజ్‌హోం ఆధ్వర్యంలోనూ మాస్కులు పంచారు.